# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 28 -12-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **దేశ సాంప్రదాయ హస్త కళలు ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహద పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్‌లో పేర్కొన్నారు.**

2. **స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమం ద్వారా అనేక సమస్యలకు యువత సరైన పరిష్కారాలను అందిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు.**

3. **కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పశ్చిమగోదావరి జిల్లాలో ఈరోజు పర్యటిస్తున్నారు.**

4. **కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో వ్యవసాయ, పారిశ్రామిక వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.**

5. **బోధనాసుపత్రులకు కొత్తగా 784 మంది పీజీ వైద్యులు అందుబాటులోకి వస్తారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.**

=========================

దేశ సాంప్రదాయ హస్త కళలు ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహద పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఆకాశవాణి ద్వారా మనసులోని భావాలను పంచుకునే మన్ కి బాత్, మనసులోని మాట 129వ సంచిక కార్యక్రమంలో పలు అంశాలపై ప్రధానమంత్రి ఈ రోజు ప్రసంగించారు. ఈ సందర్భంగా నర్సాపురం లేసు అల్లికలు దేశం దృష్టిని ఆకర్షిస్తున్నాయని చెప్పారు. అనేక ఏళ్లుగా మహిళల మహిళల నేతృత్వంలో కొనసాగుతున్న ఈ కళ వారి నేర్పుతో మరింత ప్రసిద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలియజేస్తూ..

వాయిస్.. 30 సెకన్లు

-------------------------

స్మార్ట్ ఇండియా హేకథాన్ కార్యక్రమం ద్వారా అనేక సమస్యలకు యువత సరైన పరిష్కారాలను అందింస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్మార్ట్ ఇండియా హేకథాన్ గురించి ప్రధానమంత్రి మాట్లాడుతూ, హేకథాన్ ద్వారా ఎనభై కి పైగా ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన 270 సమస్యలకు విద్యార్థులు పరిష్కారాలు అందించారని చెప్పారు. గత ఏడు,ఎనిమిదేళ్ళలో స్మార్ట్ ఇండియా హేకథాన్‌లో పదమూడు లక్షల కంటే ఎక్కువ విద్యార్థులు, ఆరువేలకు మించిన సంస్థలు

పాల్గొన్నాయని వివరించారు. ఇటువంటి కార్యక్రమాల్లో యువత తరుచుగా పాల్గొనాలని ప్రధానమంత్రి పిలుపునిస్తూ....

వాయిస్.. 30 సెకన్లు

---

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పశ్చిమగోదావరి జిల్లాలో ఈరోజు పర్యటిస్తున్నారు. పెదమైన వానిలంక గ్రామంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్థానిక ప్రజలు నాయకులతో కలిసి నిర్మలా సీతారామన్ ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం డిజిటల్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం సముద్రపు కోతకు గురవుతున్న ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మధ్యాహ్నం కవిటం చేరుకుని నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రారంభిస్తారు.

---

ప్రస్తుత జీవితం సాంకేతికతతో ముడిపడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు జరిగిన మన్ కి బాత్ కార్యక్రమంలో ఆయన సాంకేతిక మార్పులను గురించి ప్రస్తావిస్తూ గతంలో శతాబ్దాలు పట్టే మార్పులు ఇప్పుడు కేవలం కొన్ని సంవత్సరాల్లోనే జరుగుతున్నాయని చెప్పారు. మారుతున్న కాలంలో మానవ అభివృద్ధికి మన మూలాలు, సంస్కృతితో అనుబంధం ఎంతో అవసరమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేస్తూ..

వాయిస్.. 30 సెకన్లు

---

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో వ్యవసాయ, పారిశ్రామిక వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళంలోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఇంటింటికీ తాగునీరందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కేంద్రమంత్రి పేర్కొంటూ...

వాయిస్.. 30 సెకన్లు

---

బోధనాసుపత్రులకు కొత్తగా 784 మంది పీజీ వైద్యులు జనవరి నుంచి అందుబాటులోకి రాబోతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వీరి రాకతో పేదలకు వైద్య సేవలు మరింత చేరువ కాబోతున్నాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో పీజీ వైద్య విద్యలో రాష్ట్ర కన్వీనర్ కోటా కింద చేరి, గత నెలలో కోర్సు పూర్తి చేసిన వారికి బోధనాసుపత్రుల్లో పోస్టింగులు ఇవ్వబోతున్నామని మంత్రి తెలిపారు.

-----------------------------

దేశ అభివృద్ధి ప్రయాణంలో 2025 సంవత్సరం ఒక నిర్వచనాత్మక అధ్యాయంగా నిలుస్తుంది. 'సంస్కరణల సంవత్సరం'గా నిలిచిన ఈ ఏడాది కాలంలో మౌలిక సదుపాయాల రంగంలో దేశం సాధించిన పురోగతి గురించి ఆకాశవాణి విజయవాడ కేంద్రం అందిస్తున్న కథనం..

దేశంలో రహదారి, రైలు, విమాన, నౌకా యాన మార్గాల మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజల ఆకాంక్షలకు ఈ ఏడాదిలో వాస్తవ రూపం లభించింది. అత్యంత మారుమూల ప్రాంతాల నుంచి దేశంలోని పట్టణ కేంద్రాల వరకూ అనుసంధానం మెరుగుపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం ఖర్చు చేసిన మూలధన వ్యయం 11.21 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. జిడిపిలో ఇది 3.1 శాతానికి సమానం. మిజోరాంను తొలిసారి దేశ రైల్వే నెట్‌వర్క్‌కు అనుసంధానించడం జరిగింది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టులో భాగంగా ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన గా పేరొందిన చీనాబ్ వంతెనను ఈ ఏడాదే ప్రారంభించారు. ఇలా దేశంలో అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ప్రభుత్వం కొన్నింటిని ప్రారంభించడం, మరి కొన్నింటిని పూర్తి చేయడం జరిగింది.

-----------------------------

పీఎం సూర్య ఘర్ పథకం దేశంలోని మారుమూల ప్రాంతాల్లోనూ గొప్ప మార్పులను తెస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మణిపూర్‌లో ఈ పథకం విజయవంతంగా అమలవుతున్న తీరును మన్ కి బాత్ కార్యక్రమం ద్వారా వివరించారు. మణిపూర్‌కు చెందిన మోయిరాంగ్ థేమ్ శేఠ్ మారుమూల ప్రాంతాల్లో తీవ్ర విద్యుత్ సమస్య ఉండటంతో, స్థానికంగా పరిష్కారం కావాలని భావించిన ఆయన ఈ పథకాన్ని ఎంచుకున్నారని చెప్పారు. సౌర ఫలకాల ఏర్పాటు ఉద్యమాన్ని ప్రారంభించి వందలాది ఇళ్లకు విద్యుత్ అందించారని చెప్పారు. ఈ సౌర విద్యుత్‌ను ఆరోగ్య కేంద్రాలు, ఉపాధి కార్యక్రమాలకు వినియోగించడంతో మహిళలు, మత్స్యకారులు, కళాకారులకు లాభం చేకూరిందని ప్రధానమంత్రి వివరించారు. సౌర ఫలకాల ఏర్పాటు కోసం 75 వేల నుంచి 80 వేల రూపాయల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు.

=====================